# 113. (219)

## హెబ్రీ 7:25; హెబ్రీ 2:18; యూదా 24

పల్లవి: ఓ భక్తులారా మనమందరము
నిత్యము యేసుని స్తుతియించెదము

1. గత కాలమున మన ప్రభుయేసు నూతన దీవెనలను
ఖ్యాతిగా నొసగె - మనకు స్తుతియించెదమేసుని
నూతన అనుభవములతో - ఖ్యాతిగ సర్వశక్తుని ॥ఓ॥

2. శక్తిమంతుడు మన ప్రభుయేసు నిత్యమును దీవించును
రక్షించును మనలను తానే - సంపూర్ణముగా కాయున్
సత్యవంతుడు మన ప్రభువు - మాట తప్పని మహారాజు ॥ఓ॥

3. ఎన్ని శోధనలు భువినున్న - తానె మనలను విడిపించును
శోధింపబడెను యేసు తన సహాయము నొసగున్
కనుపాపవలె ప్రభువు కాయున్-నిత్యము నిలుచు మనతో ॥ఓ॥

4. శక్తిమంతుడు మన ప్రభుయేసు - తొట్రిల్లకుండ కాపాడును
నిర్దోషులనుగా - ప్రభువు నిలుపును తన మహిమతో
తలచుము తన కృపలను - ఎన్నడు విడువడు మనల ॥ఓ॥

5. కృంగిన భక్తులారా మీరు - భంగపర్చ శత్రువుపై
జగముపై చాటుడి జయము - జయము జయమని ప్రభుకే
యుగయుగములు మన ప్రభుకే-హల్లెలూయ గీతములతో ॥ఓ॥